# విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 8 పేజీలు


## సీఎం భద్రత ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చి 1వ తేదీన చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో రేణిగుంట విమానాశ్రయం రానున్నారని, ముఖ్య మంత్రి పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్. వెంకటేశ్వర్

2

'ఓం నమఃశివాయ'... 'హర హర మహాదేవా శంభోశంకర'... అంటూ శివనామ స్మరణలతో చతుర్మాడ వీధులు మార్మోగాయి. 'జైజై మాతా... జగన్మాతా' అంటూ జ్ఞాన ప్రసూనాంబను భక్తులు స్తుతించారు. చతుర్మాడ వీధుల్లో ఏ నోట చూసినా ఉమామమేశ్వరుల నామస్మరణే. జయజయ ధ్వానాల మధ్య శివ, పార్వతుల రథాలు ముందుకు సాగాయి. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 7వ రోజైన గురువారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరస్వామి, జ్ఞానప్రసూనాంబ అమ్మవారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రథోత్సవం తిలకించడానికి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. ఉదయం 9గంటల నుంచే తేరువీధి, నెహ్రూవీధి, నగరివీధి, బజారువీధి భక్తులతో నిండిపోయాయి.



# వైభవం... జంగమయ్య రథోత్సవం

-జనసంద్రమైన మాడవీధులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సర్వాలంకార భూషితులైన గౌరీశంకరులు అలంకార మండపం నుంచి ఉదయం 10గంటలకే బయలుదేరి బిక్షాల గాలిగోపురం ముందు భాగాన ఉన్న రథాల వద్దకు చేరుకున్నారు. ఒక రథంపై గంగాదేవి సమేత శ్రీకాళహస్తీశ్వరుడు... మరో రథంపై శంకరుని దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారు రథాలను అధిరోహించారు. రథాలపై ఆశీసులైన శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞానప్రసూ నాంబ అమ్మవారికి వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. మధ్యాహ్నాం 11.40గంటల ప్రాంతంలో స్వామివారి రథం బయలు దేరింది. స్వామివారి రథానికి ఉన్న మోకులను వందలాది మంది భక్తులు పట్టుకుని ముందుకు లాగారు. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. ఆకాశాన్ని తాకే విధంగా ఉన్న స్వామి వారి రథం ముందుకు కదలుతుంటే భక్తులందరూ శివనామస్మరణ చేశారు. తేరువీధి, నెహ్రూవీధి, నగరివీధి గుండా స్వామి వారి రథాన్ని భేరివారి మండపం వరకు మొదట లాగారు. ఆ తరువాత అమ్మవారి రథాన్ని ముందుకు కదలించారు. జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని కీర్తిస్తూ భక్తులు రథాన్ని ముందుకు లాగుతూ వచ్చారు. అమ్మవారి రథం పెండ్లిమండపం వరకు తీసుకువచ్చి అక్కడ కొద్దిసేపు ఆపారు. ఆ తరువాత స్వామివారి రథాన్ని భేరివారి మండపం నుంచి బిక్షాల గాలిగోపురం వరకు తీసుకెళ్లారు. అనంతరం అమ్మవారి రథాన్ని నగరివీధి గుండా బిక్షాల గాలిగోపురం వరకు జయజయ ధ్వానాల మధ్య తీసుకువచ్చారు. రథోత్సవం మధ్యాహ్నాం 2.30 గంటల ప్రాంతంలో ముగిసింది. ఇక రథోత్సవం సందర్భంగా ఉప్పు, మిరియాలు చల్లుతూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ మిరియాలను తింటే కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం. అదేవిధంగా రథాలు కదిలే మార్గంలో ఇసుక చల్లారు. ఈ వేడుకల్లో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి, ఉత్సవ సేవా కమిటీ సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ముక్కంటి క్షేత్రం భక్తజనసంద్రం శ్రీకాళహస్తి క్షేత్రంలో శ్రీకాళహస్తీశ్వరస్వామి,

2

## ప్రభుత్వ కార్యాలయంలో ఇంటి దొంగలు..?

కీలకమైన రికార్డులు మాయం -నిధుల ఖర్చుల చిట్టా తారుమారే లక్ష్యం

-వెదురుకుప్పం ఎంపిడివో కార్యాలయంలో దుస్థితి

-ఆలస్యంగా వెలుగులోకి...

విశాలాంధ్ర-వెదురుకుప్పం: అది ఒక ప్రభుత్వ కార్యాలయం.కీలకమైన రికార్డులు మాయం.ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసి రికార్డులు దాచారా తెలియని దుస్థితి. ఇదంతా ఎక్కడో కాదు.వెదురుకుప్పం మండల పరిషత్ కార్యాలయంలోనే అని ప్రచారం జోరుగా ప్రచారం సాగుతోంది.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం వచ్చాక

2లో

## వెటర్నరీ విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రామానాయుడు

పశు వైద్య విద్యార్థులకు స్టైఫండ్ 7,000 నుంచి 25,000 వేలుకు పెంచాలి

వెటర్నరీ విద్యార్థుల న్యాయ పోరాటానికి ఏపీ రైతు సంఘం, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాం మద్దతు

25 రోజులుగా కొనసాగుతున్న రిలే దీక్షలు

వార్త 2వ పేజీలో

# రథోత్సవం

**(మొదటి పేజీ తరువాయి)** జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు రథోత్సవం పురస్కరించుకుని వేలాది మంది తరలి వచ్చారు. పట్టణ వాసులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు ఈ వేడుకలను తిలకించడానికి తరలి రావడంతో నాలుగు మాడవీధులు భక్తజన సంద్రంగా మారాయి. ఇక వందలాది మంది భక్తులు మాడవీధుల్లో మిద్దెల పైకి ఎక్కి రథోత్సవం తిలకించారు. ఓ వైపు ఎండ మాడి పోతున్నా లెక్క చేయకుండా భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు. కాగా రథోత్సవం సందర్భంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. అనుమానిత వ్యక్తులపై నిఘా ఉంచారు. భక్తుల మధ్య తొక్కిసలాట జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. రథోత్సవం సందర్భంగా తెలుగు సంస్కృతిని చాటి చెప్పే విధంగా ప్రదర్శించిన వివిధ కళారూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

# సీఎం భద్రత ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

**(మొదటి పేజీ తరువాయి)** అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఏఎస్ఎల్ లో(ముందస్తు భద్రత లైజన్) భాగంగా రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఈ నెల మార్చి 1న ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనటానికి హెలికాప్టర్ లో బయల్దేరి వెళ్లనున్నారనీ, తిరిగి మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుగుప్రయాణం కానున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు అమర ఆసుపత్రి, నారాయణాద్రి ఆస్పత్రి, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ తదితరాల ఏర్పాటు పై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విమానాశ్రయ డైరెక్టర్ శ్రీనివాసరావు మన్నే, ఏఎస్పీలు శ్రీనివాస రావు, శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, డిఎంహెచ్ఓ బాలాజీ నాయక్, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, విమానాశ్రయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి దొంగలు..?

**(మొదటి పేజీ తరువాయి)** గత ప్రభుత్వ హయాంలో కొన్ని కీలకమైన వివరాలు పొందుపరిచిన రికార్డులు మాయం చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రతి ప్రభుత్వ శాఖ లో అధికారులు బదిలీపై వస్తుంటారు,వెళ్తుంటారు.వారు పనిచేసిన కాలం లోని పూర్తి వివరాలు నిబంధనలకు లోబడి రికార్డుల్లో పొందుపరచాల్సి ఉంది.ప్రజలకు, ప్రభుత్వానికి జవాబుదారీ గా అధికారులు అభివృద్ధి,సంక్షేమం కు సంబంధించిన వివరాలు ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులో నిక్షిప్తం చేసి భద్రపరచాల్సిన బాధ్యత అధికారయంత్రాంగం పై వుంటుంది.అయితే అలా జరగకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్యాలయంలో అందుబాటులో ఉండాల్సిన వివరాల నమోదు మాయం కావడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అంటే గతంలో ఏదైనా నిధుల దుర్వినియోగం జరిగిందా అనే అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు.ఇదంతా తెలిసిన క్షేత్ర స్థాయి అధికారులు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారని తెలిసింది.ఇదంతా గతంలో విధులు నిర్వహించిన సిబ్బంది పనితనమా లేక ప్రస్తుతం బదిలీపై వచ్చిన వారి నిర్లక్ష్యమా ఉన్నతాధికారుల విచారణలో వెల్లడి కావాల్సివుంది.జిల్లా అధికారుల పర్యవేక్షణ,తనిఖీలు కొరవడడం తోనే ఇలాంటి వైనాలకు దారితీస్తున్నాయని పలువురు వాపోతున్నారు.మొత్తానికి ప్రభుత్వ నిధుల కు సంబంధించిన వివరాలు ఉన్న రికార్డులు ఏమయ్యాయో పరిశీలించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.ఇదే విషయమై ఎంపిడిఓ అమరనాథ్ వివరణ కోరగా రికార్డుల మాయం నా దృష్టికి రాలేదని వివరించారు.

# 104 సేవలు ఆకస్మిక తనిఖీ

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్

**విశాలాంధ్ర** – తిరుపతి రూరల్: 104 వైద్య సేవలను ఆకస్మిక తనిఖీ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ తనిఖీ కార్యక్రమాన్ని పైడిపల్లి, హరిపురం కాలనీ నందు 104 కార్యక్రమాన్ని తనిఖీ గురువారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ ప్రజలకు విస్తృతంగా వైద్య సేవలు అందించాలని కోరారు. అదేవిధంగా విలేజ్ హెల్త్ క్లీన్ యొక్క పనితీరును పరిశీలించి మెరుగైన సేవలు ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడంతోపాటు షుగర్, బిపి, ఇతర వ్యాధిగ్రస్తులకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం గురించి విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీళ్లు నిలువ ఉండకుండా రానున్న వేసవి దృష్టిలో ఉంచుకొని వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణ, 104, వైద్య అధికారి డాక్టర్ సుకన్య,ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# స్టైఫండ్ పెంచాలి

**విశాలాంధ్ర - తిరుపతి :** శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, తిరుపతి విద్యార్థులకు ఇతర వైద్య కోర్సుల విద్యార్థులతో సమానంగా (బి.వి.ఎస్సి, ఏ.హెచ్,ఎం.వి.ఎస్సి, పి.హెచ్.డి) విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలని. శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న నిరావధిక సమ్మెకు ఏపీ రైతు సంఘం, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం సంపూర్ణంగా మద్దతు తెలియజేయడం జరిగింది .వెటర్నరీ విద్యార్థులకు సమానమైన పనికి సమానమైనటువంటి గౌరవ వేతనం ఇచ్చేంతవరకు కూడా ఏ పోరాటానికైనా సిద్ధమవుతామని వారు తెలిపారు.ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు గారు , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి చెందిన తిరుపతి, గన్నవరం, ప్రొద్దుటూరు, గరివిడి, తిరుపతి డైరీ టెక్నాలజీ విద్యార్థులు ఈనెల మూడవ తేదీ నుండి తమకు ప్రభుత్వం ఇచ్చే స్టేఫండ్ పెంచాలని దాదాపు 25 రోజులు క్లాసులు బహిష్కరించి శాంతియుత ఆందోళన చేస్తున్నారని వారు మాట్లాడారు. 2013 నుండి వెటర్నరీ విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే స్టేఫండ్ కేవలం 7 వేలు,పీజీ విద్యార్థులకు నెలకు 9 వేలు , పి హెచ్ డి విద్యార్థులకు 10 వేలు ఇస్తున్నారు. మెడికల్ విద్యార్థులకు నెలకు 25 వేలకు పైగా చెల్లిస్తున్నారు, పశు వైద్య విద్యార్థులకు వైద్యరంగంలోని విద్యార్థులకు స్టేఫండ్లో అత్యధిక వ్యత్యాసం చూపడం సరికాదని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. పసి వైద్య విద్యార్థులు ఇంటర్నెట్ షిప్ ప్రోగ్రాం చేయవలసి ఉంటుందని స్టాటిక్ ఫేస్, రొటేషన్ పేజ్ లలో రాష్ట్రంలో వెటర్నరీ పాలీక్లినిక్ లకు వివిధ డైరీ ఫామ్ లకు, యానిమల్ డయాగ్నస్టిక్ ల్యాబ్ లకు, పశుశి శిక్షణ కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుందని ఆ సమయంలో వారు తామే సొంతంగా ఆహారం వస్తే ఏర్పాట్ల చేసుకోవాల్సి ఉంటుంది . మరియు ప్రయాణ ఖర్చులు భరించాల్సి ఉంటుంది ఇదంతా అధిక వ్యాయా ప్రయాసలతో కూడుకున్నది కానీ ప్రభుత్వం ఇచ్చే స్టైఫండ్ 7 వేల రూపాయలు సరిపోవని విద్యార్థులు ఆందోళన చెందుతున్న వారి భవిష్యత్తును ఈ ప్రభుత్వం గాలికి వదిలేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సదరు సమస్యను గత ప్రభుత్వ హయాంలో కూడా 2022 మార్చి నుండి 26వ తేదీ వరకు విద్యార్థులు క్లాసులు బహిష్కరించి ఆనాటి ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు శ్రీ సిరి అప్పలరాజు విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని స్వయంగా గన్నవరం పశు వైద్య కళాశాలలకు వచ్చి, హామీ ఇచ్చారు. ఆహా మేని వారి ప్రభుత్వ హయాంలో అమలు చేయలేదు అని వారు మాట్లాడారు. ప్రస్తుతం పశు వైద్య విద్యార్థులు సమస్యలను తిరిగి కూటమి ప్రభుత్వం దృష్టికి తెస్తున్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత తక్కువ స్టేఫండ్ లేదు. 14 వేల నుండి 24 వేలు వివిధ రాష్ట్రాల్లో ఇస్తున్నారు. 2013లో విద్యార్థులు చెల్లించే ఫీజు రూ .10,900 రూపాయలు ఉంటే , 2025లో రూ. 47, 500 పెరిగింది. కానీ ప్రభుత్వం బివిఎస్సి, విద్యార్థులకు స్టేఫండ్ ఇప్పటికీ 7000 మాత్రమే ఉంది .ప్రతి సంవత్సరం పెరుగుతున్న ఖర్చులు ప్రకారం 10 % శాతం అంటే నెలకు 700 పెరగాలి, అదేవిధంగా పెరుగుతున్న ఇన్ ఫ్లేషన్ 7% ప్రకారంగా చూసిన కనీసంగా నెలకు రూ.500 లుగా పెరగాలి. కానీ గత 13 సంవత్సరాలు స్టేఫండ్ పెంచకుండా ఉండటం ఏమాత్రం న్యాయబద్ధం కాదు అని హెచ్చరించారు. వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు సైతం విద్యార్థుల స్టేట్ అండ్ పెంచాలని కూటమి ప్రభుత్వానికి సిఫారసు చేశారు. కావున వెంటనే ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పశు వైద్య విద్యార్థులకు న్యాయమైన కోరికలను తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో రైతు సంఘం, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చంద్ర నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు గోవిందస్వామి, ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు ఓం రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనం ఢీ కొని వ్యక్తి మృతి

**విశాలాంధ్ర - కార్వేటినగరం:** ద్విచక్రవాహనం ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘన మండల పరిధిలోని అన్నూరు బస్ షల్టర్ వద్ద చిత్తూరు -పుత్తూరు జాతీయ రహదారిపై గురువారం చోటు చేసుకుంది. ఎస్.ఐ. రాజ్కుమార్ కథనం మేరకు వివరాలిలా... వెదురుకుప్పం మండలంబిచవటగుంట దళితవాడకు చెందిన గోవర్ధన్ ద్విచక్రవాహనంలో కార్వేటినగరం మండలం గోపిశెట్టిపల్లి దళితవాడలోని తన అత్తగారి ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణంలో అన్నూరు బ్రసుస్టాండ్ వద్ద మండలంలోని అల్లాగుంట గ్రామానికి చెందిన చొక్కలింగం(66) బస్సు కోసం వేచిఉన్న సమయంలో గోవర్ధన్ ద్విచక్రవాహనంలో.. అతి వేగంగా దూసుకొచ్చి రోడ్డు పక్కన నిలిచి ఉన్న చొక్కలింగాన్ని ఢీ కొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. అలాగే ద్విచక్రవాహనంలో వచ్చిన గోవర్ధన్కు తీవ్రగాయాలు కావడంతో అతనిని మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించడం జరిగిందన్నారు. చొక్కలింగం మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు. ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# శ్రీ శక్తి పీఠంసందర్శించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**విశాలాంధ్ర - తిరుపతి:** రామచంద్రాపురం మండలంలోని రాయలచెరువు వద్ద వెలసిన శ్రీ శక్తి పీఠాన్ని గురువారం తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సందర్శించారు. పీఠ ప్రధాన కార్య నిర్వహణాధికారి శశిభూషణ్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికి పీఠ దేవతల విశిష్టత తెలియజేశారు. అనంతరం మంత్రి కుర్తాళ శ్రీ సిద్దేశ్వరీ పీఠాధిపతులు, నడిచే దైవం పరమహంస పరివ్రాజకాచార్యులు, శ్రీ శక్తి పీఠ వ్యవస్థాపకులు, జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వరానంద భారతీ మహాస్వామి మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానంద భారతీ స్వామినిఆశీస్సులు పొందారు. పీఠ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు నిర్మించిన రాయలు చెరువు దగ్గర పవిత్రమైన పుణ్యక్షేత్రం త్రిపురసుందరి మరకత మణి అమ్మవారి దర్శనం పూర్వజన్మ సుకృతమన్నారు.

# వార్డు సచివాలయాన్ని తనిఖీ చేసిన కమిషనర్

విశాలాంధ్ర –చిత్తూరు : నగరపాలక పరిధిలోని 5వ వార్డు సచివాలయాన్ని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. వార్డు సచివాలయంలో కార్యదర్శుల హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. సమయపాలన పాటించాలని, పన్నుల వసూళ్లలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. వివిధ పనులపై వార్డు సచివాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. అనంతరం కమిషనర్ కొంగారెడ్డిపల్లి, పుత్తూరు రోడ్డులో పారిశుధ్య నిర్వహణ, ఇంజనీరింగ్ పనులను పరిశీలించారు. పుత్తూరు రోడ్డులో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన అంచనాలు రూపొందించి సమర్పించాలని ఏఈని ఆదేశించారు. నగరం మొత్తంలో లైటింగ్ వ్యవస్థ ఆటోమెటిక్ సెన్సార్ విధానంలో పనిచేసేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పారిశుధ్య నిర్వహణ, రోడ్ల శుభ్రత పనులను తనిఖీ చేశారు. కమిషనర్ వెంట ఎంహెచ్వో డా లోకేష్, ఇతర అధికారులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనను విమర్శించే నైతిక విలువ వైసీపికి లేదు

**- ఖండించిన గుడిపాల టిడిపి నాయకులు - అవ్వా,తాతల పెంక్షన్ ఏటా రు.250 పెంచిన ఘనత వై.ఛీ.పీ దే**

**- కూటమి ప్రభుత్వ వచ్చిన మొదటి నెలలోనే రూ.1000 ఇచ్చాం**

**విశాలాంధ్ర -గుడిపాల :** అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అని మండల కూటమి పార్టీ నాయకులు అన్నా రు. గుడిపాల మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయు డు సూచనల మేరకు గత రెండు రోజులుగా కూటమి ప్రభుత్వంపై చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌పై వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు ఖండిస్తూ గురువారం మండల కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు బాలాజీ నాయుడు తుమ్మల సాంబశివ నాయుడు ప్రతాప్ నాయుడు చంద్రమోహన్ మరియు ఇతర కూటమి నాయకుల ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 70 శాతం పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. అవ్వా తాతల పెంక్షన్ ఏటా రు.250 పెంచిన ఘనత వై.ఛీ.పీ దేనని, కూటమి ప్రభుత్వ వచ్చిన మొదటి నెలలోనే అవ్వా తాతల పెంక్షన్ రు.1000 ఇచ్చామని అన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చిత్తూరు అభివృద్ధికి కంకణం కట్టుకుని అహర్నిశలు పనిచేస్తున్నారని తాను పుట్టిన గడ్డకు సేవ చేయాలని రాజకీయాల్లోకి వచ్చి ప్రజల మద్దతుతో మెజారిటీతో గెలుపొందారని గతంలో ఎన్నడు లేనివిధంగా చిత్తూరు రూపు రేఖలు మారుతున్నాయని జి జె ఎమ్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ చిత్తూరు గలాన్ని అసెంబ్లీలో వినిపించిన ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ గురించి వైసిపి నాయకులకు మాట్లాడే అర్హత లేదని తెలిపారు తాను బెంగళూరు నందు ఎన్నో కోట్ల కలిగిన వ్యాపారం ఉన్నప్పటికీ ప్రజా సేవ కోసం పరితపిస్తున్న ఏకైక నాయకుడు గురజాల జగన్మోహన్ అని వారన్నారు అలాంటి నాయకుడి గురించి అసత్య ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో వైసిపి నాయకులు ట్రోల్ చేస్తుంటే ఊరుకోమని హెచ్చరించారు, కార్యక్రమంలో టిడిపి నాయకులు చిట్టి శంకర్ చౌదరి గోపి కిట్టు ఇతర కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారమయ్యాయా ...?

**- తహసిల్దార్ సుబ్రమణ్యం**

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :** రెవిన్యూ సదస్సుల్లో, రీసర్వే గ్రామ సభల్లో అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెవిన్యూ సిబ్బంది పై ఆగ్రహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గురువారం రెవిన్యూ సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ సదస్సు జరిగిన గ్రామ సభలలో వచ్చిన అర్జీల ఎంతవరకు పరిష్కారమయ్యయని వివరాల అడిగారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీల నమోదు, పరిష్కార ప్రక్రియ పురోగతి, '22ఎ'కేసుల స్థితి, వెబ్ ల్యాండ్ పోర్టింగ్ మరియు రికార్డులు తప్పులు సవరణ కేసుల స్థితి, మీసేవలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు రీ సర్వేపై స్థితి,భూసేకరణ మరియు భూమి అన్యాక్రాంతం కేసులపై స్థితి తదితర అంశాలపై సమీక్షించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. జిల్లా అధికారులకు నివేదికలు పంపాలన్నారు. రెవె న్యూ సదస్సులు అర్జీ సమస్యలపై జిల్లా అధికారుల దృష్టికి ప్రజలు తీసుకు వెళుతున్నారు వాటి పురోగతిపై రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థా యిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ మించల నల్లయ్య, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా ,కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

**విశాలాంధ్ర - పలమనేరు :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా ,కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజలతోపాటు అన్ని కార్మిక సంఘాలు ఎండగట్టి వ్యతిరేకించాలని ఐఎఫ్టియు ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పి. ప్రసాద్ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా గురు వారం పలమనేరు పట్టణములో అంబేద్కర్ సర్కిల్ నందు రెండు ఐ ఎఫ్ టి యు విప్లవ కార్మిక సంఘాలు రాష్ట్రస్థాయి విలీన సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించడానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలై స్కీం వర్కర్లు, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, ఆశా వర్కర్స్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచకరణ ప్రైవేటీకరణ పేరుతో దేశంలోని ప్రజలు, కార్మికుల కష్టార్జితాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫాసిస్టు రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పడానికి దేశంలోని అన్ని కార్మిక సంఘాలు ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా అనేక మంది కార్మికుల ప్రాణాలు పణంగా పెట్టి సాధించుకున్న కార్మిక హక్కులను హరిస్తూ, పనిగంటలను పెంచి కార్మికుల నడ్డి విరిచి కార్పొరేట్ శక్తులను కోటీశ్వరులు చేస్తున్నదని విమర్శించారు. ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను తాకట్టు పెట్టి ,ప్రజల రక్తాన్ని రాబందుల్లాగా పీల్చి విదేశాల్లో దాచి పెట్టుకుంటున్నారని ఆరోపించారు. మార్చి 2 వ తేదీ రాజమండ్రి వేదికగా పుష్కరాల రేవు వద్ద చందన సత్రం నందు 2 ఐఎఫ్టియు సంఘాలు విలీన సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజలు, కార్మికుల బలం కన్నా పాలకులు, కార్పొరేట్ శక్తులు బలం ఎక్కువ కావడంతో చట్టాలను శాసిస్తూ హక్కులను అరిస్తున్నారన్నారు ఘాటుగా విమర్శించారు. ఐఎఫ్టియు చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపనేని హరికృష్ణ, జిల్లా అధ్యక్షురాలు వి. ఆర్. జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరత్నం మాట్లాడుతూ.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతూ, విభజించు పాలించే విధానాన్ని పాటిస్తున్నదని విమర్శించారు. ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కూడా కార్మికులకు మొండి చెయ్యి చూపిందని విమర్శించారు. పాలక పార్టీలు చేస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ దేశంలోని రెండు బలమైన ఐ ఎఫ్ టి సంఘాలు విలీనం అవుతున్నాయని , వాటిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని పేర్కొ న్నారు. మార్చి 2న రాజమండ్రిలో జరగనున్న రెండు సంఘాల విలీన సభను జయప్రదం చేయడానికి రాష్ట్రంలోని ప్రజలు, అన్ని సంఘాల కార్మికులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యోగే ష్ బాబు, వెంకటరమణ, వెంకటరమణారెడ్డి, ఆనంద్, వెంకటేష్ పాల్గొన్నారు.

# అబ్దుల్ రహీంకి అభినందనలు

**విశాలాంధ్ర - గూడూరు :** గూడూరు నియోజకవర్గంలో నీ 65 మసీదుల ముతవల్లి కమిటీలకు అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన అబ్దుల్ రహీమ్ ను గూడూరు మహమ్మదీయన్ వెల్ఫేర్ నెట్వర్క్ తరఫున వెల్ఫేర్ గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు మహబూబ్ బాషా సెక్రెటరీ షేక్. శానవాజ్ , అప్సర కరీముల్లా వారు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ నెలలో మసీదులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా గూడూరు శాసనసభ్యులు సునీల్ కుమార్ అండదండలతో సౌకర్యాలని కల్పించి ముస్లిం పెద్దల ఆశీర్వాదాలు పొందాలని రహీంకు సూచించారు. ఈ సందర్భంగా కమిటీల అధ్యక్షుడు రహీం మాట్లాడుతూ అన్ని మసీదుల అభివృద్ధికి, ఇమామ్, మౌసన్ ల జీతభత్యాల విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించి ముస్లింల అభిమానాన్ని చూరగుంటానని తెలిపారు.

# గూడూరు లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**విశాలాంధ్ర - గూడూరు :** గూడూరు లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం అని లయన్స్ జిల్లా గవర్నర్ గౌతం పేర్కొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ గౌతమ్ మాట్లాడుతూ, క్లబ్ పేదలకు, పేద విద్యార్థులకు, ఆధ్యాత్మికముగా కూడా చేస్తున్న సేవలు, జిల్లా లోని లయన్స్ క్లబ్బులకు ఆదర్శనీయమని కొనియాడారు. అదేవిధంగా లయన్స్ డిస్ట్రిక్ట్ ఛైర్మెన్ షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ క్లబ్ సభ్యుల సహకారం మరువలేనిది అన్నారు.ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరచ్చు కోవాలన్నారు. అనంతరం నెల్ క్యాస్ట్ కాలనీ నందుగల ఆంజనేయస్వామి ఆలయము నందు బోర్ మోటారు , మూడు బెంచీలను ఆర్ రవిచంద్ర కళ్యాణ సాయి రామ్మూర్తి దాతృత్వంతో అందచేశారు. అదేవిధంగా గూడూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు పిఆర్ రిటైర్డ్ ఎస్సీ వాయుగుండ్ల కాంతారావు దాతృత్వంతో విద్యార్థులకు క్రీడా దుస్తులు , సరస్వతి శిశు మందిరం నందు పేదలకు, 12 మందికి నెలకు సరిపడా పల సరుకులు, ఇద్దరూ మహిళలకు జీవనోపాధి కొరకు నూతన కుట్టు మిషన్లు ఆర్ రవిచంద్ర దాతృత్వంతో అందచేశారు. అదేవిధంగా అక్కడ చదువు కుంటున్న పేద పిల్లలకు రిటైర్డ్ ఇంజనీర్ పి ఆర్ షేక్ మస్తాన్ దాతృత్వంతో కుర్చీలు ను అందచేశారు. అదేవిధంగా గూడూరు రెండో పట్టణ మందలి బాలసదన్ కు పిఆర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి కృష్ణ బాబు దాతృత్వంతో 36 మంది పేద బాలికలకు దుస్తులు, గవర్నర్ చేతుల మీదగా అందించడం జరిగింది.బాల సద న్ నందు బాలాజీ సహాయంతో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడమైనది. ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్, మల్లెమాల మురళి రెడ్డి, వాకాటి రామ్మోహన్, బీ సీనయ్య, కళ్యాణ సాయి, ఎం రూపేష్ రెడ్డి, మదనమేటి రమణయ్య, అక్కన రమణయ్య, క్లబ్ కార్యదర్శి కే శివయ్య, ట్రెజరర్ వీరేంద్రనాథ్, జిల్లా అడిషనల్ సెక్రెటరీ హనుమంతరావు, పాఠశాల విద్యార్థులు, ప్రధానోపాధ్యా యురాలు భారతి, ఫిజికల్ డైరెక్టర్ శివ , తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం

**విశాలాంధ్ర - గూడూరు :** గూడూరు పట్టణం ప్రగతి సేవ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఓం శ్రీ సాయిరాం చారిటబుల్ వృద్ధాశ్రమమునందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాత గా స్వర్గీయ పేపల్ల కృష్ణమ్మ నాయుడు ధర్మపత్ని పేపల్ల సుబ్బమ్మ 11వ వర్ధంతి సందర్భంగావారి మనవడు పేపల్ల అమరయ్య నాయుడు ధర్మపత్ని పేపల్ల పావని లు వ్యవహరించారు.అనంతరం ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ దాతల సహకారం మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, ట్రెజరీ కాటూరు శ్రీనివాసులు, ప్రగతి సంస్థ కుటుంబసభ్యులు మురళి, శ్రీ చైతన్య ప్రిన్సిపల్ శ్రీనివాసరావు , పిల్లెల శ్రీనివాసులు ,కే ఆర్ యం,రాము,కోనేరు రాంబాబు , సరుపూరు వెంకటేశ్వర్లు నాయుడు, వడ్లమూడి వెంకటేశ్వర్లు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సినిమా హీరోయిన్‌గా ఆరం గ్రేటర్ చేయనున్న చిత్తూరు అమ్మాయి సౌందర్య రవికుమార్

**విశాలాంధ్ర - పూతలపట్టు :** చిత్తూరుకు చెందిన యువతి సౌందర్య రవికుమార్ తమిళ చిత్రములో అవకాశం తప్పించుకున్నారు నటన పట్ల ఆసక్తి గల అవశక్తి గల సౌందర్య తన ప్రతిభతో గొప్ప అవకాశాన్ని దక్కించుకుంది తమిళంలో దర్శకుడు గౌతమ్ మేనన్ అసిస్టెంట్ బాలు పులిచెర్ల దర్శకత్వంలో రూపొందుతున్న విక్రమ్ కే దాస్ చిత్రంలో సౌందర్య హీరోయిన్ గా నటిస్తుంది చిత్తూరుకు చెందిన యువతి శనివారం నటిస్తున్నట్లు కళాకారులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సౌందర్య చిత్తూరు జిల్లాలో ప్రొవిజన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న రవి కుమార్ గారి కుమార్తె ఈమె ఒక సామాజ కుటుంబంలో జన్మించిన సౌందర్య రవికుమార్ ప్రతిభను గుర్తించి ఈ సదా అవకాశాన్ని ఇచ్చిన దర్శకుడు బాలు పులిచర్ల నిర్మత కలిచర్ల అచ్యుతారావుకి జిల్లా తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు . హీరోయిన్ సౌందర్య తండ్రి రవికుమార్ తెలిపారు.

# పిఎఫ్ మంజూరులో జాప్యం నివారించాలి: ఎస్‌టియు

**విశాలాంధ్ర -చిత్తూరు:** పదవీ విరమణ చెందిన ఉద్యోగుల పిఎఫ్ తుది మొత్తాల చెల్లింపులో నెలకొన్న జాప్యాన్ని నివారించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్ టి యు) , చిత్తూరు జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది గురువారం ఉదయం, ఎస్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ ,జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్ రెడ్డి, మోహన్ యాదవ్ లు , జిల్లా పరిషత్ కార్యాలయంలో సీఈవో రవికుమార్ నాయుడు ను కలిసి వినతి పత్రం సమర్పించారు అనంతరం వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పదవీ విరమణ చెంది ఏడాది పైబడుతున్నా, వారి ఖాతాల్లో ఉన్న పీఎఫ్ సొమ్మును చెల్లించడానికి చర్యలు తీసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిఎఫ్ , ఆడిట్ విభాగంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కోరారు. పీఎఫ్ ఖాతాల క్రమబద్ధీకరణలో ఎదురవుతున్న ఇబ్బందుల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని అందరూ డ్రాయింగ్ ఆఫీసర్ల తో సమన్వయం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కారుణ్య నియామకాల ప్రక్రియ వేగవంతం చేయాలని, అకాల మరణం పొందిన పంచాయితీ రాజ్ శాఖ పరిధిలోని ఉద్యోగుల కుటుంబ సభ్యులకు, ఏ శాఖలోనైనా కారుణ్య నియామకం కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఈవో రవికుమార్ నాయుడు మాట్లాడుతూ , తుది మొత్తాల చెల్లింపులు వేగవంతం అయ్యేలా సత్వర చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు . అప్పటికప్పుడు ఆడిట్ విభాగం అధికారులతో ఫోన్లో మాట్లాడి దిశా నిర్దేశం చేశారు .కారుణ్య నియామక ప్రక్రియలో వీలైనంత త్వరగా న్యాయం చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కార్యక్రమంలో ఎస్టియు సీనియర్ నాయకులు శ్రీనివాసులు,చంద్రన్, మధుబాబు,ఉమాపతి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వం... శివ పార్వతుల తెప్పోత్సవం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** స్వర్ణాలంకార భూషితులై... విద్యుత్ దీపకాంతుల్లో ధగధగలాడే గంగాదేవి సమేత పరమేశ్వరుడు, మరోవైపు పార్వతీదేవి... నారద పుష్కరణి చుట్టూ వందలాదిగా భక్తజనం... మార్మోగుతున్న శివ నామ స్మరణ... అందమైన తెప్పలపై ఆశీనులై పుష్కరణిలో విహరించే స్వామి అమ్మవార్లను చూడటానికి భక్తులకు రెండు కనులు చాలలేదు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరిం చుకుని గురువారం రాత్రి నారద పుష్కరిణిలో శివపార్వతుల తెప్పోత్సవం నేత్రపర్వం గా జరిగింది. మొదట అలంకార మండపంలో గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీ శ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరిం చారు. ఆలయ పురోహితులు శాస్త్రోకంగా పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను చప్పరాలపై అధిష్టించి మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య బాబు అగ్రహారంలోని నారద పుష్కరణి వద్దకు తీసుకు వచ్చారు. వినాయకస్వామి, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప వీరిని అనుసరించారు. ఇక నారద పుష్కరణిలో గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరుడు ఒక తెప్పపై... జ్ఞాన ప్రసూనాంబ అమ్మ వారు మరో తెప్పపై ఆశీనులయ్యారు. పుష్కరణిలో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. విద్యుత్ దీపకాంతుల వెలుగుల్లో దేదీప్యమానమై వెలిగి పోతూ పుష్కరణిలో విహరిస్తున్న గౌరీశంకరులను చూడటానికి భక్తులకు రెండు కనులు చాలలేదు. భక్తులందరూ స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ఆనంద పరవశు లయ్యారు.

జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల

# గడువు పొడిగింపు

## - జిల్లా కలెక్టర్

**విశాలాంధ్ర -చిత్తూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మూడు నెలలు పాటు మార్చి 01 2025 నుండి మే 31,2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా గురువారం నాడు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ప్రస్తుతం ఫిబ్రవరి 28,2025 నాటికి%శ్రీ% అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికే యులకు మాత్రమే మార్చి 01,2025 నుండి మే31, 2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ డిఎంపిసి చైర్మన్ సుమిత్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

# బాల్య వివాహాలు చట్టరీత్య నేరం

## - మొబైల్ వాహన ప్రచారం

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :** గ్రామీణ ప్రాంతాలలో బాల్యవివా హాలు నిర్మూలనపై షీ టీం మహిళా ఎస్సై లక్ష్మి హెచ్చరించారు మండలంలో గురువారం మొబైల్ వాహనం ద్వారా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంలో శివపార్వతుల కళ్యా ణోత్సవంలో జరుగు వివాహ వేడుకలలో పల్లె ప్రాంతాలలో కొంతమంది పేదరికంతో ఇబ్బంది పడుతున్న వారు బాల్యవివాహాలు ప్రోత్సహిస్తున్నారు, అలాంటి వ్యక్తులు బాల్యవివాహాలు చేపడితే చట్టరీత్యా నేరు వారికి జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు, అమ్మాయికి 18 సంవత్సరాలు నిండిన వారు అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి మాత్రమే వివాహం జరిగించాలని అవగాహన నిర్వహించారు. చట్ట విరుద్ధంగా బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే జైలుకి వెళ్ళవలసి వస్తుందని హెచ్చరించారు. హెడ్ కానిస్టేబుల్ శారద, కానిస్టేబుల్ యల్లమ్మ పాల్గొన్నారు.

# దువ్వాడ శ్రీనివాస్ పవన్ కళ్యాణ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం

**విశాలాంధ్ర -తిరుపతి :** దువ్వాడ శ్రీనివాస్ అలియాస్ శృంగారల శ్రీనివాస్ పవన్ కళ్యాణ్ నెలకు అనధికారికంగా 50 కోట్ల రూపాయలు తీసుకుంటున్నాడని తప్పుడు ఆరోపణలు చేస్తే తోలు తొక్క తీస్తామని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడడం నేర్చుకోమని లేని పక్షంలో జనసేన పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో తగిన విధంగా బుద్ధి చెబుతారని తిరుపతికి చెందిన జనసేన పార్టీ నాయకులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ రాజారెడ్డి ఆకే పార్టీ సుభాషినిలు హెచ్చరించారు. తిరుపతి ప్రెస్క్లబ్లో గురువారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పవన్ కళ్యాణ్ 2014లో ఒక్కడిగా పార్టీ స్థాపించి అంచులంచెలుగా పార్టీని అభివృద్ధి చేస్తూ ఈ రోజు రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన రాజీలేని రాజకీయ పోరాట యోధుడని వారు కొనియాడారు. పరిచయం లో ఉన్న అధికారపక్షంలో ఉన్న ప్రశ్నించడం పవన్ కళ్యాణ్ తీరని వారు తెలిపారు. నీ కుటుంబాన్ని సైతం రోడ్లు పాలు చేసి నువ్వు పవన్ కళ్యాణ్ గురించి శుద్ధులు మాట్లాడితే ఒప్పుకునే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. వైయస్సార్సీపి పార్టీని జగన్మోహన్ రెడ్డిని ప్రతిపక్షం కూడా లేకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పిన ఇంకా మీకు బుద్ధి రాలేదని వారు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఖబర్దార్ దువ్వాడ శ్రీనివాస్ మరొక్కసారి ఇలాంటి ఆరోపణలు తప్పుడు మాటలు మాట్లాడితే జనసేన పార్టీ నాయకులు తగిన విధంగా బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని వారు తెలిపారు. అసెంబ్లీలో అందరూ బడ్జెట్ పై గవర్నర్ ప్రసంగాన్ని వింటున్న సమయంలో జగన్మోహన్ రెడ్డి ప్రతి విద్యార్థి గురించి ప్రస్తావించడం సిగ్గుచేటని వారు ఎద్దేవా చేశారు. గ్రామ స్వరాజ్యాన్ని సస్యశ్యామల చేయడం గాంధీ గారి లాగా ఆశయాన్ని నెరవేర్చడానికి పవన్ కళ్యాణ్ పంచాయి ౹తీరాజ్ శాఖ తీసుకొని ముడిపెన్నోడు లేని విధంగా అభివృద్ధిని కొనసాగిస్తున్నారని వారు తెలిపారు. ఊరుకునేది లేదని వారు మరొకసారి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో రాజేష్ ఆచారి ఆనందు మునుస్వామి రుద్ర కిషోర్ రమేష్ కుమార్ ఆది ఈశ్వర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధనారీశ్వరి అలంకరణలో వైష్ణవి మాత

విశాలాంధ్ర - చౌడేపల్లి మండలంలోని పుదిపట్ల గ్రామంలో వైష్ణవి మాత ఆలయం నందు అర్ధనారీశ్వరి అలంకరణలో అమ్మవారిని అర్చకులు వినోద్ శ్రావనీలు దర్శనమిచ్చారు ప్రత్యేక నిర్వహించి అమ్మవారిని ఉదయం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు అలంకరించి చూడముచ్చటగా మండలంలో ప్రత్యేక అలంకరణని వచ్చిన భక్తులు కొనియాడారు మహిళలు అధిక సంఖ్యలో తండోపతండాలుగా అమ్మవారిని దర్శించుకున్న వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు ఉచిత అన్నదానాలు ఏర్పాటు చేశారు మూడు రోజులు పాటు జరిగే అమ్మవారు ఉత్సవాలు విశేష పూజలు జరుగుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

## - మరొకరికి తీవ్ర గాయాలు

### జాతీయ రహదారి పైనే రోడ్లమీద అడ్డంగా లారీలను ఆపేస్తున్నారు

**విశాలాంధ్ర - పుత్తూరు :** నారాయణవనం మండల కేంద్రం సమీపంలోని వేదనారాయణ కళాశాల వద్ద ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి వివరాలు నారాయణవనం మండలం కసిమిట్ట గ్రామానికి చెందిన నెట్టేసన్ కుమారుడు కంపుకుట్టి ఏసు, భీముని చెరువు గ్రామానికి చెందిన మురుగేషన్ ఇద్దరు ఓకే ప్రాంతంలో పనిచేసేవారు. ఇద్దరు డ్యూటీలు ముగించుకొని ఇంటికి బయలుదేరి వస్తుండగా పుత్తూరు నుండి నారాయణనం వెళ్లే దారిలో వేద నారాయణ కళాశాల సమీపంలో ట్యాంకర్ లారీ పార్క్ చేసి ఉండగా వెనుక వైపు నుంచి ద్విచక్రవాహనము వస్తున్న వీరిద్దరూ స్వయం గ్రామానికి వెళుతుండగా ఓ లారీ డ్రైవర్ నారాయణవనం చెన్నై జాతీయ రహదారి రోడ్డుమీద అడ్డంగా ఆపడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏసు అక్కడికక్కడే మృతిచెందగా మురుగేషన్ కి తీవ్ర గాయాలయ్యాయి. అతనిని మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రుయా ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన యేసుని పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై స్థానికే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### పర్యావరణ పరిరక్షణ కోసం...

# సిఎన్జీ, ఈవి ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం

– జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్ : పర్యావరణ పరిరక్షణ కోసం, కాలుష్యం లేని పర్యావరణమే ప్రధాన ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తున్న నేపథ్యంలో వాహన కాలుష్యం తగ్గించాలని తదనుగుణంగా వాహనదారులు అడుగు వేయాలని ఆటో రిక్షా యజమానులతో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. రోజు రోజుకు వాహన కాలుష్యం పెరుగుతుండడం వలన, పర్యావరణహిత ఆటో రిక్షాలు సిఎన్జీ, బ్యాటరీల ద్వారా నడపాలని తద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని రవాణా శాఖ అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా జనరల్ సెక్రెటరీ శివ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ తిరుపతి నగరమే ప్రధాన ధ్యేయంగా అందరూ సహకరించాలని ఆటో యజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. సురక్షితమైన ఇంధనం, తక్కువ నిర్వహణ వ్యయంతో రూపొందించబడిన ఆటో రిక్షాలను నగరంలో ఉండేలా చూడాలని, అలాగే మరిన్ని సిఎన్జీ ఫిల్లింగ్ స్టేషన్ లు, ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు ఆవశ్యకత ఉందని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళి మోహన్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ నగరంలో చాలా ఆటోలు ఫిట్నెస్, పర్మిట్ లేకుండా ఉన్నాయని వాటి వెంటనే పునరుద్ధరించకపోతే వాటిపై కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేయబడిన వాహన్ పోర్టల్ నందు రవాణా శాఖ తిరుపతి కార్యాలయం నుండి బయోమెట్రిక్ అవసరం లేకుండా వాహన సామర్థ్య ధ్రువీకరణ ఫీజు వసూలు చేసే కౌంటర్ వేయడం ద్వారా బయోమెట్రిక్ అవసరం లేకుండా సులువుతరం చేసి కార్యాలయం నుంచి వెసులుబాటు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. తద్వారా గతంలో వాహన యజమాని నుంచి వాహన బదిలీ చేయించు కోనప్పటికి, ఫైనాన్షియర్ ద్వారా సమస్యలు ఉత్పన్నమైనప్పటికిని, వాహన సామర్థ్య ధ్రువీకరణ పత్ర ఫీజు చెల్లింపుకు ఆక్షేపణీయం లేకుండా కార్యాలయ సిబ్బంది సహకరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనతనిఖీ అధికారులు శ్రీనివాసరావు, అతికానాజ్, స్వర్ణలత పరిపాలన అధికారి విజయ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## శామ్‌సంగ్ సరికొత్త సర్వీస్ సెంటర్లు ప్రారంభం

విశాలాంధ్ర – తిరుపతి: శామ్‌సంగ్, భారతదేశపు అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, స్మార్ట్‌ఫోన్ కస్టమర్ సర్వీస్ అనుభవాన్ని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లడానికి సేవా కేంద్రాలను సమూలంగా పునరుద్ధరిస్తోందని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సునీల్ కుటిన్హా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రీమియం కస్టమర్ కేర్ మీద దృష్టి సారించి, అమ్మకాల తర్వాత అత్యుత్తమైన మద్దతుకు శామ్‌సంగ్ నిబద్ధతను బలోపేతం చేస్తూ, సజావు సర్వీస్-టు-సేల్స్ ప్రయాణాన్ని సాగిస్తున్నామన్నారు. శామ్‌సంగ్ తన సేవా కేంద్రాలను ఇంటిగ్రేటెడ్ ఓమ్ని-ఛానల్ అనుభవానికి అనుగుణంగా పునర్నిర్మించింది. ఈ ఆధునీకృత కేంద్రాలు, అధునాతన డిజిటలైజ్ ప్రక్రియలతో కూడినవి, వేగవం తమైన, సమర్థవంతమైన సేవను అందించడానికి రూపొందించబడ్డాయి. వైవిధ్యమైన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను ప్రదర్శించడమే కాకుండా, ఖచ్చితమైన సమస్యను గుర్తించేందుకు అత్యాధునిక డయాగ్నొస్టిక్ సాధనాలను వినియోగించడం ద్వారా, శామ్‌సంగ్ సాంకేతిక అగ్రభాగాన్ని మరింత బలోపేతం చేస్తోందన్నారు. అప్‌గ్రేడ్ చేయబడిన సర్వీసు కేంద్రాలు సాంప్రదాయ లేఅవుట్లకు భిన్నంగా, అధునాతన డిజైన్‌తో, మరింత సౌకర్యవంతమైన లాంజ్ వంటి వాతావరణాన్ని అందిస్తాయి. ఇందులో అంతర్నిర్మిత వైర్‌లెస్ ఛార్జింగ్ స్టేషన్లు, ఖరీదైన సోఫా-శైలి సీటింగ్ ఉంటాయి, వినియోగదారులు మరింత ఆహ్లాదకరమైన అనుభవాన్ని పొందగలరని తెలిపారు. శామ్‌సంగ్ ప్రస్తుతం ఫిజికల్ సర్వీస్ సెంటర్లు, రెసిడెంట్ ఇంజినీర్లు, కలెక్షన్ పాయింట్లతో సహా భారతదేశం అంతటా 3,000కి పైగా సర్వీస్ టచ్ పాయిం ట్లను నిర్వహిస్తోంది. సర్వీస్ సెంటర్ పునఃరూపకల్పన ప్రారంభించడం కీలక నగరా ల్లో దశలవారీగా అమలు చేయబడుతుంది, ఇది దేశవ్యాప్తంగా మెరుగైన కస్టమర్ అనుభవాన్ని నిర్ధారిస్తుందని వినియోగదారుల దీనిని సద్వినియోగం చేసుకోలన్నారు.

## భక్తులకు మజ్జిగ పంపిణి చేసిన రోటరీ క్లబ్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : రోటరీ క్లబ్ శ్రీకాళహస్తి ఆధ్వర్యంలో రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు మజ్జిగ పంపిణీని చేపట్టింది. మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు రోటరీ క్లబ్ శ్రీకాళహస్తి వారు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శైలజ, సెక్రెటరీ సిద్దులుగారి ప్రసాద్, క్లబ్ మెంబర్లు చంద్రప్ప, కంద్రిగ ఉమా, పాపగారి జనార్ధన్ ,పీఎం చంద్ర, కృష్ణ కుమార్, సుబ్రహ్మణ్యం, గణేష్, సుధాకర్, ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రుణాల మేళా

విశాలాంధ్ర -గుడిపాల : గుడిపాల మండల యం.పి.డి.ఓ కార్యాలయం నందు బీసీ, కాపు సంక్షేమ అభివృద్ధి సంస్థల మండల పరిధిలో గల బీసీ ఆర్యవైశ్య కాపు కార్పొరేషన్ల ద్వారా గుడిపాల మండలం లోని నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాల మంజూరు కొరకు బీసీ కార్పొరేషన్ వారి సూచనల మేరకు 27 వ తేదీ దరఖాస్తుదారుల కు సంబంధిత బ్యాంకుల వారిచే ఇంటర్వ్యూలో వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం 133 దరఖాస్తులు కు గాను 110 ఇంటర్వ్యూలకు హాజరైనారు. 23 మంది హాజరు కాలేక పోయారు. ఇందులో సప్తగిరి గ్రామీణ బ్యాంకు కు దరఖాస్తుదారులు సమర్పించిన అర్జీలు సంబంధిత పత్రాలు సమర్పించడం జరిగింది. యం.పి.డి.ఓ మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలను లబ్ధిదారులు సద్విని యోగం చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు తెలి పారు. యం.పి.డి.ఓ కార్యాలయం నందు హాజరైన వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజరు రజిని, బీసీ, కాపు సంక్షేమ లబ్ధిదారులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా

# శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర – చంద్రగిరి: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కందుల వారి పల్లి పంచాయతీ నారావారిపల్లి సమీపం శేషాపురం లో ఉన్న టీటీడీ అనుబంధ దేవాలయమైన శ్రీ శేషాచల లింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం తెల్లవారుజామున లింగోద్భవ దర్శనం భక్తులకు కల్పించారు. అనంతరం సాయంత్రం 10 గంటలకు ఆలయ ఆవరణంలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను పీఠంపై అధిష్టం పరదేశి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల గ్రామాలలోని భక్తులు విశేషంగా పాల్గొన్నారు. శివపార్వతుల కల్యాణోత్సవాన్ని ప్రధాన అర్చకులు ప్రవీణ్ అయ్యంగార్ ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, భక్త భజనలు, శివనామ స్మరణల నడుమ శాస్త్ర యుక్తంగా వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం ఐదు గంటలకు శివపార్వతుల ఊంజల సేవ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి గంటలకు శివపార్వతుల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొని స్వామి అమ్మవార్లకు కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో దేవేంద్ర బాబు, సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్, ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటేష్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులకు బోనస్ ఇవ్వాలి: కత్తి రవి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో విధులు నిర్వర్తించే పారిశుద్ధ్య కార్మికులకు బోనస్ ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి రవి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మహాశివరాత్రి వేళ పారిశుద్ధ్య కార్మికులు ఎంతో శ్రమించారని... అలాంటి వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని కత్తి రవి అభిప్రాయపడ్డారు. దేవుని సన్నిధిలో కార్మికులు బాధ్యతగా పనిచేశారన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఇది గుర్తించి కార్మికులకు న్యాయం చేయాలని కత్తి రవి కోరుకున్నారు.

## ముక్కంటి బ్రహ్మోత్సవాలకు రూ.3లక్షలు విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న మహాశివ రాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీకాళహస్తి శాఖ వారు గురువారం రూ. 3లక్షలు విరాళంగా ఇచ్చారు. ఎస్ బీఐ బ్రాంచ్ మేనేజరు పి.పయనికుమార్ ఈ చెక్కును ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బా పిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, జ్ఞాపికఅందజేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి

విశాలాంధ్ర – గూడూరు: గూడూరు మండల పరిధిలోని ఆదిశంకర కళాశాల సమీపంలో గల జాతీయరహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఆటోడ్రైవర్ మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు... తమిళనాడు రాష్ట్రం ఊతకోటకు చెందిన వెంకటేష్(45) అనే వ్యక్తి నాలుగుచక్రాల ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో నెల్లూరు వైపు నుంచి నాయుడుపేటకు ఆటోలో వెళ్తున్నాడు. స్థానిక ఆదిశంకర కళాశాల సమీపంలో నెల్లూరు వైపు నుంచి నాయుడుపేటకు వెళుతున్న ఓలారీ రోడ్డు పక్కగా ఆగివుంది. అదే సమయంలో నెల్లూరు వైపు నుంచి వస్తున్న ఆటో వెనుకనుంచి ఆగి ఉన్న లారీని అదుపుతప్పి ఢీకొంది. దీంతో ఆటో నడుపుతున్న వెంకటేష్ అనే వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. దీంతో స్థానికులు రూరల్ పోలీసులకు సమాచారం అందించడంతో మృతదేహాన్ని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి, రూరల్ పోలీసులు వివరాల కోసం విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

# వైభవంగా శివపార్వతుల కల్యాణం

## - ఫిబ్రవరి 28న త్రిశూలస్నానం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు శ్రీ మణివాసన్ గురుకుల్ ఆధ్వర్యంలో అర్చకులు శాస్త్రోక్తంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం జరిపించారు. అనంతరం తిరుచ్చిపై స్వామివారు పురవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ శ్రీ దేవేంద్ర బాబు, ఏఈఓ శ్రీ సుబ్బరాజు, సూపరింటెండెంట్ శ్రీ చంద్రశేఖర్, విశేషంగా భక్తులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 28న త్రిశూలస్నానం : బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన శుక్రవారం త్రిశూలస్నానం వైభవంగా జరుగనుంది. ఉదయం 6.30 నుండి 8.30 గంటల వరకు శ్రీ నటరాజస్వామివారు సూర్యప్రభ వాహనంపై దర్శనమివ్వనున్నారు. ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు త్రిశూలస్నానం ఘట్టం శాస్త్రోక్తంగా జరుగనుంది. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల మధ్య ధ్వజావరోహణం నిర్వహించనున్నారు. ధ్వజావరోహణంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. కాగా రాత్రి 8 నుండి 10 గంటల వరకు రావణాసుర వాహనసేవ జరుగనుంది.

## అండర్-17 టెన్నిస్ బాల్ క్రికెట్ కెప్టెన్‌గా చంద్రగిరి కృష్ణారెడ్డి శ్రీ చైతన్య విద్యార్థి

విశాలాంధ్ర - చంద్రగిరి: ఇటీవల చంద్రగిరిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్షిప్ లో కృష్ణారెడ్డి శ్రీ చైతన్య విద్యార్థి ఇ.ధన శేఖర్ అత్యంత ప్రతిభ కనబరిచాడు. తన ప్రతిభను గుర్తించి అసోసియేషన్ వారు జాతీయ స్థాయిలో జరగబోవు అండర్ 17 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కి కెప్టెన్ గా నియమిస్తూ తమ సొంత ఖర్చులతో తరువాత జరగబోయే అన్ని మ్యాచ్ లకు దత్తత తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులని మన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి, ఎడిఫై స్కూల్ డైరెక్టర్ ప్రణీత్ మరియు పెద్దలు ఘనంగా సన్మానించి చంద్రగిరి విద్యార్థి జాతీయ స్థాయికి కెప్టెన్ గా ఎన్నికవ్వడం చాలా గర్వించదగ్గ విషయం అన్నారు. ఇంతటి గొప్ప స్థాయికి చేరినటువంటి విద్యార్థికి పాఠశాల ఛైర్మన్ కృష్ణా రెడ్డి మరియు ప్రిన్సిపల్ సురేష్ అభినందనలు తెలియజేస్తూ మా విద్యార్థులని చదువుతోపాటు అన్ని రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని మునుముందు ఇలాంటి ఎంతోమంది విద్యార్థులని తయారు చేయగలమని ధీమా వ్యక్తం చేశారు.

## పూర్వ విద్యార్థులచే అన్నదానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో రథోత్సవం పురస్కరించుకుని గురువారం విక్రమ్ కళాశాల పూర్వ విద్యార్థులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భక్తులకు తమవంతు సేవ చేయాలనే ఆశయంతో అన్నదానం చేశామన్నారు. ఇది శివయ్య కల్పించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పులి శ్రీకాంత్., ఎంజీఎం మధు, అనిల్ రెడ్డి, మహేష్ చేతన్, సురేష్ రెడ్డి, శశికాంత్, మురళి, టీ.ఆర్ బాలాజీ, హేమనాథ్, పుల్లూరు ప్రకాష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

### ఎంపీడీఓ కె.రామచంద్ర

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం పరిధిలోని బీసీలు (మేదర, కుమ్మరి,శాలివాహన) కులాలకు చెందిన వారు బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తిరుపతి రూరల్ మండల ఎంపీడీవో కె.రామచంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రాయితీతో ఇచ్చే గ్రూపులోను కనుక ముగ్గురు లేదా ఐదుమంది కలసి లోనుకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఒక గ్రూపుకు మూడు లక్షల మేరకు రుణం మంజూరు చేయడం జరుగుతుం దన్నారు. అందులో 50 శాతం రాయితీ పోగా మిగతా 50 శాతం బ్యాంకుకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ రుణాలకు ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని,తిరుపతి రూరల్ మండలానికి 24 యూనిట్లు ప్రభుత్వం కేటాయించి దన్నారు. అర్హత కలిగిన వారు కుల ధృవీకరణ పత్రాలు తీసుకుని దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు.

## వైభవంగా శివపార్వతుల కల్యాణం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట ఎల్ఎస్ నగర్ వద్దనున్న శ్రీ భ్రమ రాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో గురువారం శివ పార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. ప్రతి ఏటా మహాశివరాత్రి మరుసటి రోజున శివ పార్వతుల కళ్యాణం వైభవంగా జరుగుతుంది. స్వామి,అమ్మ వార్ల కళ్యాణ మహోత్సవంకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. వేద మంత్రాలు,మంగళ వాయిద్యాలు నడుమ వివాహ మహోత్సవమును జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు,అమ్మవారి పసుపు,కుంకుమలను పంపిణీ చేశారు. ఆలయ ధర్మకర్త చెంగారెడ్డి,ఆలయ ఛైర్మన్ ఉమాపతిరెడ్డి,ఆలయ ఇన్ స్పెక్టర్ లీలా ప్రకాష్,ఉదయ్ కుమార్ రెడ్డి,బాలయ్య,ఉమా మహేశ్వరరావు,అభిరామ్ లతో పాటు ఆలయ ప్రధాన అర్చకులు దివాకర్ స్వామి,ధర్మాస్వామి, వంశీ స్వాములు పాల్గొన్నారు.

## ఎస్వీయూ దూరవిద్యకు 2024 - 25 నుంచి అనుమతులు మంజూరు

### - ఎట్టకేలకు యూజీసీ అనుమతులు సాధించడంతో హర్షం వ్యక్తం చేసిన వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం దూరవిద్య విభాగం ఆధ్వర్యంలో నడిచే కోర్సులకు 2024 - 25 సంవత్సరానికి "యు జి సి - డెబ్" అనుమతులు మంజూరు చేసింది. యుజిసి - డెబ్ గత 2022 సంవత్సరం నుంచి ఎస్వీయూ దూర విద్య కోర్సులకు అనుమతులు మంజూరు చేయలేదు. గత జనవరిలో డెబ్ నుంచి వచ్చిన ఎక్స్పర్ట్ కమిటీ యూనివర్సిటీ నందు మూడు రోజుల పాటు సుదీర్ఘంగా పరిశీలించి యుజిసి కి నివేదిక సమర్పించారు. ఈ నివేదిక పై యుజిసి పరిశీలించి గురువారం ఎస్వీయూ దూరవిద్య కోర్సులకు 2024 - 25 సంవత్సరం నుంచి అనుమతులను మంజూరు చేసింది. దీని ప్రకారం 17 పీజీ కోర్సులకు అనుమతి ఇచ్చింది. ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య సి హెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ అనుమతులు రావడానికి పనిచేసిన వర్సిటీ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ సంవత్సరం నుంచే దూరవిద్య కోర్సులకు ప్రకటన ఇవ్వనున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్యులు ఎన్ సి రాయుడు, ఊక రమేష్,డా.పోకనాటి హరికృష్ణ,డా.పత్తిపాటి వివేక్ తదితరులు విసి రిజిస్ట్రార్ లకు అభినందనలు తెలియజేశారు.

## ఆకాశవాణి తిరుపతి కేంద్రంలో సబ్జెక్టుల వారీగా ప్రత్యేక కార్యక్రమం

విశాలాంధ్ర - తిరుపతి : మార్చిలో జరగనున్న పదవ తరగతి పరీక్షలను పురస్కరించుకుని ఆకాశవాణి తిరుపతి కేంద్రం సబ్జెక్టుల వారీగా ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేస్తుంది. ఒక్కో సబ్జెక్టుకు సంబంధించి విషయనిపుణులైన ఉపాధ్యాయులచే పరీక్షలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి ఆందోళన లేకుండా ఒక పద్ధతి ప్రకారం ఎలా సిద్ధం అవ్వాలి అనే కోణంలో ఆలోచించి రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమాలను మార్చి నెల 3 వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఉదయం 7 గంటల 15 నిమిషాలకు తిరుపతి ఎఫ్.ఎం 103.2 మరియు 107.5 మెగా హెర్ట్జ్ పై వినవచ్చు. అలాగే న్యూస్ ఆన్ ఏఐఆర్ యాప్ పై కూడా వినవచ్చు. 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులందరు ఈ కార్యక్రమాలను విని లబ్ధిపొందాలని ఆకాశవాణి తిరుపతి కేంద్ర డైరెక్టర్ ఎం. సుధాకర్ మోహన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వేలంపాటలో ఏడు దుకాణాలకు సంబంధించి పంచాయతీ కార్యదర్శికి వినతి

### - కమ్యూనిస్టు సీనియర్ నాయకుడు తులసిరాజన్

విశాలాంధ్ర-రేణిగుంట: మండల కేంద్రమైన రేణిగుంటలో శుక్రవారం నిర్వహించనున్న బహిరంగ వేలంపాటలో బస్టాండ్ ఆవరణలో నూతనంగా నిర్మించబడిన దుకాణాల సముదాయం కు సంబంధించి వేలంపాటపై అనేక అనుమానాలు ఉన్నాయని, దీనిపై అపోహలు తొలగించిన తర్వాతే పంచాయతీ వేలంపాట్లు వేయాలని కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు తులసిరాజన్ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. దీనిపై ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆ ఏడు దుకాణాలకు సంబంధించి కలెక్టర్, బొజ్జల సుధీర్ రెడ్డి వాటిని డెమాలిషన్ చేస్తామని అందువలన వాటిని వేలంపాటలో ప్రకటించలేదని పంచాయతీ కార్యదర్శి తెలిపారని తులసి రాజన్ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులు కాకుండా ఈ పాలక మండలి వేలం పాట సక్రమంగా నిర్వహించాలని, లేనిపక్షంలో కమ్యూనిస్టు పార్టీ తరఫున వేలం పాటను అడ్డుకుంటామని హెచ్చరించారు.

## వేలం పాటలో మున్సిపాలిటీకి 30 లక్షల ఆదాయం

### మున్సిపల్ కమిషనర్ వెంకటరమణారెడ్డి

విశాలాంధ్ర - పలమనేరు : మున్సిపల్ పరిధిలోని దినసరి, వారపు సంత లు నిర్వహించిన వేలం లో 30 లక్షలు ఆదాయం వచ్చిందని మున్సిపల్ కమీషనర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయం లో వేలం పాట నిర్వహించారు. దినసరి కూరగాయల మార్కెట్ ను జానకిరామ్ అను అతను 18 లక్షల 23 వేలుకు, వారపు సంత ను సి. శ్రీనివాసులు 11 లక్షల 80 వేలు కు వేలంలో హెచ్చు పాట పాడి దక్కించుకున్నారన్నారు .అలాగే మాంసం దుకాణం లు రూం నెంబర్ లు 1,3,4 లకు నెలసరి అద్దె 5 వేల 2 వందలు చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. అలాగే బొమ్మి దొడ్డి చెరువు, నీలకుంట చెరువు, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లోని మరిన్ని దుకాణాలకు పాటదారులు లేనందువలన వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.

## నాసికముతో వేణు గానామృతం...

### ఆనందంతో పరవశించిన భక్తులు

### అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న సాయి హేమంత్ కృష్ణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర దేవస్థా నం ఆధ్వర్యంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరం గ వైభవంగా జరుగుతున్నా యి. బుధవారం రాత్రి మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ధూర్జటి కళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ స్థాయిలో పలు ప్రశంసలు అందుకున్న సాయి హేమంత్ కృష్ణ నాసికముతో వేణు గానామృతం భక్తులను ఎంతో ఆకట్టుకుంది. ప్రధానమంత్రి మోడీ, కేంద్రమంత్రి అమిత్ షా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులులు నుండి కూడా సాయి హేమంత్ కృష్ణ పలు ప్రశంసలు అందుకుని ఉన్నారు. ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు సాయి హేమంత్ కృష్ణకు నాసిక బ్రహ్మ అని బిరుదు కూడా ఇచ్చారు. నాసికముతో వేణు గానం ద్వారా భక్తి గీతాలు వినిపించడంతో ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. దేవస్థానం ఆధ్వర్యంలో సాయి హేమంత్ కృష్ణకు. ప్రత్యేక సన్మానం చేసి స్వామి అమ్మ వార్ల జ్ఞాపకను తీర్థప్రసాదాలను బహూకరించారు. నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కూడా కోట.చంద్రశేఖర్ సాయి హేమంత్ కృష్ణకు చిరు సన్మానం చేశారు.

## ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి ఇంటి నుండి స్వామివారికి పెళ్లి సారె

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణంలో వెలసి ఉన్న శ్రీ గంగా పార్వతి సామెత త్రినేత్ర సంభూతుడైన నాగేశ్వర స్వామి ఆలయం నందు గురువారం స్వామి వారికి కళ్యాణం మహోత్సవ కార్య క్రమంలో భాగంగా ఆలయ మంతా ఓం నమశివాయ, హర హర శంభోశంకర జపములతో మారుమ్రోగిపోయింది. భక్తులు పరమేశ్వరుని దర్శనం కోసం క్యూ లైన్లలో బారులు తీరి నిలుచుకున్నారు, రాత్రి ఆలయం నందు నిర్వహిస్తున్న స్వామివారి కళ్యాణం కోసం ఆలయ తాత్కాలిక చైర్మన్ ముప్పాల శ్రీహరి రెడ్డి ఇంటి వద్ద నుండి మేల తాళాలతో, మంగళ వాయిద్యాల మధ్య పట్టణ పురవీధులు నందు చెంగాలమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ ముప్పాల వెంకటేశ్వర్లు రెడ్డి పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా స్వామి వారికి పెళ్లి సారేను ఊరేగింపుగా తీసుకుని వెళ్లి ఆలయమునందు సమర్పించారు. పట్టణంలోని భక్తులు అత్యధిక సంఖ్యలో వచ్చి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముప్పాల శ్రీహరి రెడ్డి దంపతులు, అనిల్ రెడ్డి దంపతులు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, కొండలరావు, శ్రీధర్, చంద్రారెడ్డి, మేడా సాయి, పట్టణ ప్రముఖులు, పార్వతి సమేత నాగేశ్వర స్వామి దేవస్థాన తాత్కాలిక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గౌతమ్ రాజు నియామకం

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గౌతమ్ రాజును జిల్లా డిసిసి అధ్యక్షులు పోటుగారి భాస్కర్ నియామక పత్రాన్ని అందజేశా రు. ఈ సందర్భంగా నూత నంగా ఎన్నికైన గౌతమ్ రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జీడి నెల్లూరు అధ్యక్షులు రమేష్ బాబు గౌతమ్ రాజు నియామకంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీకి తాను నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## బిసి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన బిసి కార్పొరేషన్ రుణాల మంజూరుకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపిడిఓ అమరనాథ్ తెలిపారు. మండల పరిధిలో 446 దరఖాస్తులు వచ్చాయని అందులో సుమారు 362 మంది ఇంటర్వ్యూకి హాజరయ్యారన్నారు. మండలంలోని దేవలంపేట ఇండియన్ బ్యాంక్ పరిధిలో 20 యూనిట్లు,పచ్చికాపల్లం ఇండియన్ బ్యాంక్ పరిధిలో 25 యూనిట్లు,వెదురుకుప్పం ఇండియన్ బ్యాంక్ పరిధిలో 23 యూనిట్లు ఉన్నట్లు చెప్పారు. మొత్తం 68 యూనిట్లు లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నశేషవాహనంపై శ్రీ పాండురంగస్వామి అలంకారంలో శ్రీనివాసుడు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన గురువారం ఉదయం శ్రీనివాసుడు శ్రీ పాండురంగస్వామి అలంకారంలో చిన్నశేష వాహనంపై అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. భక్తజన బృందాల కోలాటాలు, చెక్కభజనలు, వాయిద్యాలు ఆకట్టుకున్నా యిరెండో రోజు ఉదయం శ్రీ వేంకటేశ్వరుడు ఒక్కరే ఐదు తలలు గల చిన్నశేష వాహనాన్ని అధిష్ఠించారు. చిన్నశేష వాహనం శ్రీవారి వ్యక్తరూపమైన పాంచభౌతిక ప్రకృతికి సంకేతం. కనుక ఈ వాహనం పంచభూతాత్మకమైన విశ్వానికి, అందులో నివసించే జీవునికి వరాలిస్తుంది. విశ్వం కన్పించే శ్రీవారి ప్రకృతి. విష్ణువు ఈ ప్రకృతికి ఆధారమై దాన్ని నడిపించేశక్తి. స్వామి విశ్వాన్ని రక్షించేవాడు కనుక శేషునిపై తానొక్కడే విహరిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో రమేష్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు ఉన్నారు.

## రేణిగుంటలో జరిగిన రెండు వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

### కారు ఢీకొని ఇద్దరికి గాయాలు

### లారీ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలములో జరిగిన రెండు వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో పలువురికి గాయాలు అయ్యాయి. లారీ ఆటోను ఢీకొన్న ప్రమాదంలో వెంకటగిరి కి చెందిన ఆటో డ్రైవర్ హరికృష్ణ తీవ్ర గాయాలకు గురయ్యారు. వెంకటగిరి కి చెందిన నాగరాజు కుటుంబ సభ్యుల తో కలిసి పుత్తూరు సమీపంలోని మూల కంద్రిగ శివాలయానికి వెళ్లారు. గురువారం తిరుగు ప్రయాణంలో స్థానిక మర్రిగుంట కూడలి వద్ద లారీ ఢీకొని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ గాయాలకు గురయ్యారు మిగిలిన వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రేణిగుంట చెన్నై జాతీయ రహదారి జీవాగ్రం వద్ద మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు స్కూటర్ను ఢీకొనడంతో ఎస్ఆర్ పురం మండలం, నల్లపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి, నరసింహారెడ్డి గాయాలు గురయ్యారు. గాజుల మన్యం పోలీసులు క్షతగాత్రులను 108 వాహనంలో చికిత్స నిమిత్తం హాస్పిటల్ తరలించారు. కేసు విచారణలో ఉంది.

## కుమారధార తీర్థ ముక్కోటిపై అదనపు ఈవో సమీక్ష

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: మార్చి 14వ తేదిన తిరుమలలో జరగనున్న కుమారధార తీర్థ ముక్కోటి పై టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి గురువారం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కుమారధార తీర్థ ముక్కోటికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. 14వ తేది ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు మాత్రమే భక్తులను కుమారధార తీర్థానికి అనుమతిస్తామన్నారు. అధికబరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, చిన్నపిల్లలు, వృద్ధుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అటవీ మార్గంలో ఈ తీర్థానికి నడిచి వెళ్లడానికి అనుమతించమని తెలిపారు. పాపవినాశనం నుండి కుమారధార తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. మార్గమధ్యంలో తాగునీటిని అందుబాటులో ఉంచాలని, అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో పాపవినాశనం డ్యామ్ వద్ద ఉదయం 6 గంటల నుండి భక్తులకు పొంగలి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం, పాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన షెడ్లు, మార్గమధ్యంలో నిచ్చెనలు, తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు అందుబాటులో ఉండేందుకు వీలుగా అంబులెన్స్లు, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందితోపాటు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర, ట్రాన్స్ పోర్ట్ జీఎం శేషారెడ్డి, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం వారు,శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్ రీసర్చ్ ,టాటా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్ళపల్లి పంచాయితీ కొప్పరవాండ్లపల్లి గ్రామస్థులు, చుట్టుప్రక్కల గ్రామస్థులకు వివిధ రకాల క్యాన్సర్ల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ఓరల్ ,బ్రెస్ట్, సర్వేకల్ క్యాన్సర్ల స్క్రీనింగ్ పరీక్షలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్. డాక్టర్. కె.హైమావతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరం అని, క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేసుకోవడం ద్వారానే క్యాన్సర్ బారిన పడకుండా ఆరోగ్యాన్ని సంరక్షించుకో గలరని తెలిపారు.ఈ సదవకాశాన్ని అందరూ తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. టాటా ట్రస్ట్ హాస్పిటల్స్ నుండి డాక్టర్ వి.వెంకయ్య బాబు మాట్లాడుతూ ఓరల్ క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ వాటి యొక్క లక్షణాలను, నివారణ చికిత్స విధానాన్ని తెలియజేశారు. జిల్లా ప్రోగ్రాం మేనేజర్ హేమంత్ మాట్లాడుతూ వివిధ రకాల క్యాన్సర్ నివారణ సేవలను గురించి గ్రామస్తులకు వివరించారు.టాటా ట్రస్ట్ హాస్పిటల్ సిబ్బంది పి ఆర్ ఓ రెడ్డి కుమారి,నర్స్ మహతాజ్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,డిఈఓ మహేంద్ర, మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసిస్టెంట్స్ డాక్టర్.ఎం. ఇంద్రాణి,వి.ప్రీతి సహాయ సహకారాలు అందించారు. కాలూరు, చందమామ పల్లి, పెరుమాలపల్లి గ్రామస్తులు కూడా రక్త పోటు, మధుమేహం, హైప టైటిస్ బి అండ్ సి, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ లకు సంబంధించి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

# పరమ పావనం...
# లింగోద్భవ దర్శనం



**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని గురువారం వేకువ జామున లింగోద్భవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మొదట పరమశివునికి శుద్ధి అభిషేకం చేశారు. ఆ తరువాత లింగోద్భవ అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకం పూర్తయిన తరువాత సర్వదర్శనానికి అనుమతించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలతో ఆలయ అధికారులు లింగోద్భవానికి మహా లఘు దర్శనం ఏర్పాటు చేశారు. ఆలయంలో ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. నేడు శివపార్వతుల కల్యాణం శ్రీకాళ హస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రాత్రి శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నారు. రాత్రి 10గంటల తరువాత గజ వాహనంపై శ్రీకాళహస్తీశ్వరుడు... సింహ వాహనంపై జ్ఞానప్రసూనాంబ అమ్మవారు బయలుదేరి పెండ్లిమండపం వద్దకు చేరుకుంటారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శనివారం వేకువ జామున స్వామి, అమ్మవార్ల కల్యాణం తంతు పూర్తి కానుంది. కల్యాణం సందర్భంగా బాల్య వివాహాలు జరగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక స్వామి, అమ్మవార్ల కల్యాణం పురస్కరించుకుని శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.

## అక్రిడేషన్ గడువు పొడిగింపు

### - జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మూడు నెలలు పాటు మార్చి 1, 2025 నుండి మే 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, ఐఏఎస్, గురువారం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ప్రస్తుతం ఫిబ్రవరి 28, 2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మార్చి 1, 2025 నుండి మే 31, 2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని, సంబంధిత మీడియా యాజమాన్యం వారి సంస్థలో పని చేయుచున్న జర్నలిస్టుల వివరాలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, తిరుపతి వారి కార్యాలయంలో వీలైనంత తొందరగా అందచేయాలని ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్. వెంకటేశ్వర్ తెలియజేశారు.

## నేత్రపర్వంగా శ్రీవిశాలాక్షి విశ్వనాథస్వామి వార్లకు కళ్యాణోత్సవం

### కళ్యాణోత్సవ ఘట్టాన్ని తిలకించి పులకించిపోయిన భక్తులు

**విశాలాంధ్ర-సత్యవేడు:** సత్యవేడు పట్టణంలోని అటవీ అభివృద్ధి సంస్థ ప్రాంగణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీవనరాజ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో శ్రీవిశాలాక్షి విశ్వనాథ స్వామి వార్ల కళ్యాణోత్సవ వేడుకలు నేత్ర పర్వంగా జరిగింది. సత్యవేడు అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలు గురువారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో చివరి రోజు శ్రీవిశాలాక్షి విశ్వనాథస్వామి వార్లకు మంగళ వాయిద్యాలు, భక్తుల శివనామ స్మరణ మధ్య తిరుచానూరు త్యాగరాజ గురుకుల్ ఆధ్వర్యంలోని రుత్విక్ బృందం కళ్యాణోత్సవ వేడుకలను కన్నుల పండుగ నిర్వహించడం జరిగింది. తొలత ప్రత్యేక కల్యాణ మండపంలో ప్రతిష్టించిన శ్రీవిశాలాక్ష సమేత విశ్వనాథస్వామి వారి ఉత్సవమూర్తులకు పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ పుష్పాలతో స్వామివారిని అలంకరించారు. ఉదయం 10:30 కు కళ్యాణోత్సవ పూజాక్రతువు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మంగళ వాయిద్యాలు ముందుకు సాగుగా స్వామి అమ్మవార్లకు ఏపీఎఫ్డిసి అధికారులు సారెను తీసుకొచ్చారు. అనంతరం వినాయక పూజ, యజమాన సంకల్పం, కన్యాదానం, పూర్ణాహుతి, కంకణ ధారణ తదితర పూజా క్రతులను నిర్వహించారు. అనంతరం హోమం, పూర్ణాహుతి , దీపారాధన జరిగింది. ఇది పూర్తయిన తర్వాత శ్రీవిశాలాక్షి విశ్వనాధ్వామి వార్లకు ప్రధాన ఘట్టమైన మాంగల్య ధారణ జరిగింది. అనంతరం తలంబ్రాలు పోయడం జరిగింది. ఈ పూజా క్రతువులన్నీ మండపంలో వేదమంత్రోచ్చారణల నడుమ నేత్రానందకరంగా నిర్వహించిన కల్యాణోత్సవాన్ని భక్తులు తిలకించి పులకించిపోయారు. కళ్యాణోత్సవ వేడుకలను పరిపూరించుకొని ఆలయాన్ని సందర్శించిన భక్తులందరికీ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మస్తాన్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు సుబ్రమణ్యం, ఏపీఎఫ్డిసి అధికారులు కృష్ణవేణి, సోము, శ్వేత, రాధిక, సారధి నరేంద్ర రెడ్డి, మంజులమ్మ వెంకటేశ్వర్లు, సుగుణ శ్రీనివాసులు, పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి తెప్పోత్స వాలు రాబోవు వేసవి ఏర్పాట్లుపై అదనపు ఈవో సమీక్ష

**విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :** మార్చి 9 నుండి 13వ తేది వరకు తిరుమలలోని శ్రీవారి ఆలయ పుష్కరిణిలో నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలపై టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి గురువారం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తెప్పోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ముందు జాగ్రత్తగా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కాగా తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 09న శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేస్తారు. రెండవ రోజు మార్చి 10న రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామి తెప్పలపై మూడుసార్లు విహరిస్తారు. మూడవరోజు మార్చి 11న శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామివారు మూడుసార్లు పుష్కరిణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. ఇదేవిధంగా శ్రీమలయప్పస్వామివారు నాలుగో రోజు మార్చి 12న ఐదుసార్లు, చివరి రోజు మార్చి 13వ తేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల మధ్య తెప్పోత్సవాలు జరగనున్నాయి. ఆర్జిత సేవలు రద్దు : తెప్పోత్సవాల కారణంగా మార్చి 09, 10వ తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, మార్చి 11, 12, 13వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. తిరుమల శ్రీవారి దర్శనార్థం వేసవిలో విచ్చేసే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. వేసవి సెలవుల యాత్రికుల రద్దీకి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ మొదటి ఘాట్ రోడ్డులోని అక్కగార్ల గుడి, శ్రీవారి సేవా సదన్, తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో చలువ పెయింట్ వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవిలో యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. యాత్రికుల అవసరాలను తీర్చడానికి తగినంత లడ్డూల బఫర్ స్టాక్‌ను ఉంచాలని ఆలయ అధికారులకు సూచించారు. యాత్రికుల కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లను తగినంత నిల్వ ఉంచాలని వైద్య అధికారులను ఆదేశించారు. రాబోవు వేసవిలో తిరుమలలోని అన్ని ప్రాంతాల్లో భక్తులకు అవసరమైన నీటిని సరఫరా చేసేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఈఈలు సుబ్రమణ్యం, సుధాకర్, వేణుగోపాల్, డీఈ చంద్ర శేఖర్, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కోనలో శివరాత్రి జాగరణ.. పోటెత్తిన భక్తులు

### బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్ఐ విశ్వనాథ నాయుడు

**విశాలాంధ్ర-బుచ్చినాయుడుకండ్రిగ :** మండలంలోని కల్లివెట్టు పంచాయితీ పరిధిలోని ఉబ్బల మడుగు పర్యాటక కేంద్రం లోని సిద్దలయ్య కోనలో బుధవారం రాత్రి ఘనంగా శివరాత్రి ఉత్సవాలు జాగారం జరిగింది. ఈ ఉత్సవాలలో ఎస్సై విశ్వనాథ నాయుడు పోలీస్ సిబ్బందితో భద్రత చర్యలు చేపట్టారు. స్థానిక భక్తులతో పాటు తమిళనాడు ప్రాంతానికి చెందిన భక్తులు పోటెత్తారు, మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండగ. శివరాత్రి రోజున జాగరణ, ఉపవాసం చేస్తే మోక్షం లభిస్తుందిని భక్తుల నమ్మకం. ఈ పవిత్రమైన రోజు పూర్తిగా పరమేశ్వరుడిని ఆరాధిస్తారు. పురాణాల ప్రకారం, శివపార్వతుల కలయిక ఈ రోజున జరిగిందని చెబుతారు. అంతేకాకుండా, లింగోద్భవం కూడా ఇదే రోజు చోటుచేసుకుందనే విశ్వాసం ఉంది. అందుకే ఈ రోజు శివభక్తులు విశేషమైన పూజలు నిర్వహిస్తారు. స్థానిక ఎంపీటీసీ చలపతి, సర్పంచి తిరుపాలు ఆధ్వర్యంలో సిద్దలయ్య కోన ఉబ్బల మడుగులో మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. పరమశివునికి పవిత్ర మహాశివరాత్రి పర్వదినాన నిర్వహించే మొదటి కాల అభిషేకంలో స్వామివారికి లడ్డులను నైవేద్య ప్రసాదంగా వుంచి పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా భక్తులకు సాంస్కృతి కార్యక్రమాలు ఇతిహాసాలు, పురాణాలు, ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, శివ భక్తులు కల్కి ట్రస్ట్ లోకేష్ దాసాజి, మునీంద్ర, సాయి తలారి కస్తూరయ్య, బొగ్గల రమణయ్య, స్థానిక పోలీసులు ప్రభాకర్, రేగన్, సురేష్ ఫారెస్ట్ అధికారులు స్వచ్ఛంద సేవ సంస్థలు పాల్గొన్నారు.